www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 137 | హైదరాబాద్ | బుధవారం | 10-09-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## LRS ఫైల్ కోసం లంచం.. ఏసీబీకి చిక్కిన మహిళా అధికారిణి

**ఎల్ఆర్ఎస్ ఫైల్‌పై సంతకం కోసం రూ.10 లక్షల లంచం డిమాండ్**

**బాధితుడి ఫిర్యాదుతో ముందస్తు పథకం ప్రకారం ఏసీబీ ఉచ్చు**

**అరెస్టు అనంతరం కోర్టులో హాజరైన మహిళా అధికారిణి, జ్యుడీషియల్ రిమాండ్**

**సిద్దిపేట(పవర్), హైదరాబాద్ :**



హైదరాబాద్ శివారులోని నర్సింగి మున్సిపాలిటీలో ఓ మహిళా అధికారిణి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. నర్సింగి మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న మణి హారిక మంగళవారం లంచం స్వీకరిస్తుండగా అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే, ఓ బాధితుడికి చెందిన LRS (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) దస్త్రాలపై సంతకం చేసేందుకు మణి హారిక రూ. 10 లక్షలు లంచం డిమాండ్ చేశారు. బాధితుడు ఆమెకు ఇప్పటికే కొంత మొత్తాన్ని ముట్టజెప్పినట్లు తెలిసింది. మిగిలిన మొత్తంలో భాగంగా రూ. 4 లక్షలు మంగళవారం తన కార్యాలయంలో స్వీకరిస్తుండగా, ముందస్తు సమాచారంతో అక్కడే మాటువేసిన ఏసీబీ అధికారులు ఆమెను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# సీఎం రేవంత్ అబద్దాలు..

## అసత్యాల ప్రవాహంలో మునిగిపోయాడు : హరీశ్ రావు

- **హైకోర్టు తీర్పుపై హరీష్ రావు తీవ్ర స్పందన**
- **హైకోర్టు తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి "చెంపపెట్టు"**
- **సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు**
- **విద్యార్థులు, నిరుద్యోగుల హక్కుల పరిరక్షణపై హరీష్ వ్యాఖ్యలు**

**సిద్దిపేట(పవర్), హైదరాబాద్ :**



మేడిపండు చూడు మేలిమై ఉండును పొట్ట విప్పి చూడు పురుగులు ఉండును అన్నట్టు.. రేవంత్ రెడ్డి నోరు విప్పితే అబద్ధాలు తప్ప ఏం లేదని రుజువయింది అని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆయన తీరు ఎట్లా ఉందంటే అన్నీ వదిలేసి నడి బజార్లో నిలబడ్డట్టుంది. నిండా మునిగినోనికి నాకేముంది అన్నట్టు అబద్ధాలు, అసత్యాల ప్రవాహంలో మునిగిపోయాడని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి మాటలు వింటుంటే అబద్ధాలు కూడా ఆత్మహత్య చేసుకుంటాయి. గోబెల్స్‌ని మించిపోయిండు రేవంత్ రెడ్డి. ఎల్లంపల్లి ప్రాజెక్టును మేమే కట్టామని అంటాడు. రేవంత్ కత్తెర జేబులో పెట్టుకోని తిరుగుతున్నాడు. ఏడ రిబ్బన్ కనిపిస్తే అక్కడ కత్తిరిస్తున్నాడు. నిన్న రేవంత్ రెడ్డి ప్రారంభించిన ట్యాంకులు కేసీఆర్ హయాంలో ప్రారంభించినవి. ఎల్లంపల్లి ప్రాజెక్టు మేమే కట్టామంటున్నారు. మీలాగా చిన్నగా ఆలోచించి పేర్లు మార్చాలని అనుకోలేదు. నీలాగా దిక్కుమాలిన దివాళాకోరు రాజకీయాలకు కేసీఆర్ పాల్పడలేదు. టిఆర్ఎస్ వచ్చిన తర్వాత నీటిపారుదుల శాఖ మంత్రిగా నేనే ఉన్నాను. ఎల్లంపల్లి ప్రాజెక్టు హై లెవెల్ బ్రిడ్జి పూర్తి కాలేదు. ఆర్అండ్ఆర్ పూర్తి కాలేదు. ల్యాండ్ అక్విజేషన్ పూర్తి కాలేదు. గ్రామ ప్రజలను ఖాళీ చేయించలేదు. టిఆర్ఎస్ వచ్చిన తర్వాత ఎల్లంపల్లి ప్రాజెక్టును 2052 కోట్లతో పూర్తి చేసి 2016లో పూర్తిస్థాయిలో 20 టీఎంసీల నీళ్లు నింపామని హరీశ్‌రావు గుర్తు చేశారు.

మేము నీలాగా చిల్లర రాజకీయాలకు పోలేదు.. నిన్న నువ్వు చేసిన శంకుస్థాపన కూడా మేము నిర్మించిన కాళేశ్వరం నీళ్లనే తీసుకెళ్తున్నావ్. ఎల్లంపల్లి కెపాసిటీ 20 టీఎంసీలు డెడ్ స్టోరేజ్ మూడు టీఎంసీలు. మిగిలిన 17 టీఎంసీల్లో సొంత ఆయకట్టు 1,65,000 ఎకరాలు అంటే 12 టీఎంసీలు పోతాయి. ఎన్టీపీసీ విద్యుత్ ఉత్పత్తికి ఆరున్నర టీఎంసీలు. మంచిర్యాల నియోజకవర్గంలో గూడెం లిఫ్ట్‌కు మూడు టీఎంసీలు. లోకల్లో రామగుండం లిఫ్ట్‌కు ఒక టీఎంసీ వాడుకుంటాం.. దానికి సామర్థ్యం కంటే ఎక్కువ వాడుతున్నాం ఇప్పటికీ. ఎల్లంపల్లి కెపాసిటీకి మించి మరో 20 టీఎంసీలు హైదరాబాద్‌కి ఎలా తెస్తావు రేవంత్ రెడ్డి? ఎవరి చెవిలో పువ్వులు పెడుతున్నావ్ రేవంత్ రెడ్డి? ఎందుకు గోబల్స్ ప్రచారం? ముఖ్యమంత్రి కుర్చీకున్న గౌరవాన్ని తగ్గిస్తున్నావు అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు.

ఎల్లంపల్లి నుండి మల్లన్న సాగర్‌కు నీళ్లు గాలిలో వస్తున్నాయా..? ఎల్లంపల్లిలో మేడారం దగ్గర మోటర్లు ఆఫ్ చేస్తే మేడారం రిజర్వాయర్లో పడతాయి.. లక్ష్మీ పంప్ హౌస్ ఆన్ చేస్తే వరద కాలువలో పడతాయి. అక్కడి నుంచి మిడ్ మానేరుకు నీళ్లు వస్తాయి.. మిడ్ మానేరు నుండి అనంతగిరి రిజర్వాయర్‌కు వస్తాయి. అక్కడనుండి రంగనాయక సాగర్‌కు వస్తాయి.. రంగనాయక సాగర్ నుండి మళ్లీ మోటార్ ఆన్ చేస్తే మల్లన్న సాగర్‌కు వస్తాయి.. ఎల్లంపల్లి నుండి మిడ్ మానేరు దాకా కూడా కెనాల్స్ గాని, గ్రావిటీ కెనాల్ కానీ, రిజర్వాయర్లు గాని, సబ్ స్టేషన్లు గాని, పంప్ హౌస్‌లు గాని అన్ని నిర్మించింది బీఆర్ఎస్ ప్రభుత్వమే. ఇవన్నీ కాళేశ్వరంలో భాగంగానే నిర్మించామని హరీశ్‌రావు గుర్తు చేశారు.

కేసీఆర్ ముందు చూపుతో హైదరాబాద్ మంచి నీటి కోసం మల్లన్న సాగర్‌లో స్లూయిస్ కూడా నిర్మించి పెట్టిండు. గండిపేట దగ్గర కొబ్బరికాయ కొట్టినవంటే ఆ గండిపేటకు హిమాయత్ సాగర్‌కి వచ్చే నీళ్లు కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు.. అవి కాళేశ్వరం మోటార్ల ద్వారా వచ్చే నీళ్లు. కాళేశ్వరం అంటే మూడు బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్ హౌస్‌లు, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెన్, 203 కిలోమీటర్ల టన్నెల్లు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్. ఈ 15 రిజర్వాయర్లలో ఒక రిజర్వాయర్ మల్లన్న సాగర్. ఇది కాళేశ్వరంలో అంతర్భాగము. కాళేశ్వరం కోసం ఖర్చు చేసిన 93 వేల కోట్లలో నిర్మించింది మల్లన్న సాగర్.. కామన్ సెన్స్ లేకుండా మాట్లాడితే ముఖ్యమంత్రి కుర్చీకున్న గౌరవం తగ్గుతుంది రేవంత్ రెడ్డి.. కేసీఆర్ ప్రభుత్వం సాధించిన విజయాలను కూడా తన విజయంగా రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

కేసీఆర్ నోటిఫికేషన్ ఇచ్చి ఎగ్జామ్ పెట్టి ఉద్యోగ నియామక ప్రక్రియ పూర్తి చేస్తే కేవలం కాగితం ఇచ్చి ఈ ఉద్యోగాలు నేను ఇచ్చిన అని చెప్పుకుంటున్నాడు రేవంత్ రెడ్డి.. ఖమ్మం జిల్లా సీతారామ ప్రాజెక్టు మూడు పంప్ హౌస్‌లు కట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వం. టన్నెల్లు, సబ్‌స్టేషన్లు, కెనాల్స్ పూర్తి చేసింది బీఆర్ఎస్. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి బటన్ నొక్కి సీతారామ ప్రాజెక్టు మేమే నిర్మించినమని చెప్పుకుంటున్నారు.. రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ దగ్గర మీ మంత్రులే నీళ్లు విడుదల చేసి నెత్తి మీద చల్లుకుంటున్నది నిజం కాదా..? అని హరీశ్‌రావు నిలదీశారు.

## ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఇరిగేషన్ టన్నెల్

- **ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టుల సమీక్ష**
- **SLBC సొరంగం: ప్రపంచంలోనే అతిపెద్ద ఇరిగేషన్ టన్నెల్**
- **బ్రాహ్మణ వెల్లెం ప్రాజెక్ట్ , సాగునీరు సమస్యలు**
- **కొత్త ఆయకట్టు & భవిష్యత్తు ప్రణాళికలు**

**సిద్దిపేట(పవర్), హైదరాబాద్ :**



ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల ప్రగతిని సమీక్షించడానికి జలసౌధలో రాష్ట్ర మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరై సమావేశం నిర్వహించారు. మార్కెట్‌కు చెందిన ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి కావడం జిల్లాకి సానుకూలంగా ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో pendente ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

మంత్రి కోమటి రేప్ వెంకట్ రెడ్డి ప్రత్యేకంగా 2005లో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిని ఒప్పించి SLBC సొరంగానికి శ్రీకారం చుట్టిన విషయాన్ని గుర్తుచేశారు. SLBC సొరంగం ప్రపంచంలోనే అతిపెద్ద ఇరిగేషన్ టన్నెల్ అని మంత్రి వివరించారు. ఈ సొరంగం పూర్తి అయిన తరువాత కృష్ణా నదీ జలాలను గ్రావిటీ ద్వారా తీసుకోవచ్చని చెప్పారు. SLBC ప్రాజెక్టును పదేళ్లపాటు రాజకీయ కారణాలతో పక్కన పెట్టారని మంత్రి అన్నారు. 2027 నాటికి ప్రాజెక్ట్ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి , ఇరిగేషన్ మంత్రి ప్రతిజ్ఞ చేశారని వారు తెలిపారు. సాగర్ బ్యాక్ వాటర్ లైన్‌లను పూర్తిగా ఉపయోగించడానికి టెండరింగ్ చేసినందుకు రైతులకు ఇరిగేషన్ శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు.

నార్కట్ పల్లి మండలం ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాల్లో బ్రాహ్మణ వెల్లెం ప్రాజెక్ట్ చేపట్టడం ప్రారంభించామని మంత్రి తెలిపారు. రిటైర్డ్ ఇంజనీర్లతో పలు చర్చల తర్వాత రిజర్వాయర్ ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించడం లక్ష్యంగా ఏర్పాట్లు చేసారు. అలాగే, ఉదయ సముద్రం డ్రింకింగ్ వాటర్ స్థాయిని మెయింటైన్ చేస్తూ, బ్రాహ్మణ వెల్లెం ప్రాంతానికి రెగ్యులర్‌గా నీరు పంపించడం కీలకం అని చెప్పారు. రాష్ట్రంలో వర్షాలు అయినప్పటికీ, నల్గొండ జిల్లాలో కట్టంగూరు, మునుగోడు, నార్కట్ పల్లిలో వర్షపాతం తక్కువగా ఉండటంతో డ్రింకింగ్ వాటర్ సమస్యలు ఎదుర్కోవాల్సి ఉందని తెలిపారు. రైతులు పంటలకు సాగునీరు కోసం ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, పంపులు సిద్ధంగా ఉన్నందున అధికారుల నుండి నేరుగా నీరు పంపించి, రిజర్వాయర్ ద్వారా సాగునీరు అందించాల్సిందని అన్నారు.

అప్రోచ్ కెనాల్స్ పూర్తి చేసి దిగువన చెరువులు నింపడం, కొత్త ఆయకట్టు సృష్టించడం వంటి చర్యలు ఇప్పటికే ప్రారంభమయ్యాయని మంత్రి వివరించారు. బ్రాహ్మణ వెల్లెం ప్రాజెక్ట్ కోసం రివైజ్డ్ టెండర్లు ఇంకా వేయకపోయినప్పటికీ, పైప్ లైన్ కోసం వ్యక్తిగతంగా 30 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అన్ని ఉమ్మడి జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి కావాలంటే సుమారు 3,000 కోట్ల రూపాయల అవసరం ఉందని, అందులో 10 శాతం నిధులు బ్రాహ్మణ వెల్లెం ప్రాజెక్ట్ కోసం కేటాయించాల్సిందని మంత్రి సూచించారు.

## గ్రూప్1 పరీక్షలు మళ్లీ నిర్వహించాల్సిందే.. కేటీఆర్ డిమాండ్

**సిద్దిపేట(పవర్), హైదరాబాద్ :**



గ్రూప్ 1 మెయిన్స్ రీవాల్యుయేషన్ చేసినా నిరుద్యోగ అభ్యర్థులకు నమ్మకం కలగదు.. వారికి భరోసా కలగాలంటే మరోసారి పరీక్షలు నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. గ్రూప్ 1 రిక్రూట్‌మెంట్‌లో తప్పు ఎక్కడ జరిగింది, రీవాల్యుయేషన్లో ఇంత పెద్ద మిస్టేక్స్ ఎలా జరిగాయో, ఈ పోస్టులను ఎవరు అమ్ముకున్నారో బయటకు రావాలంటే జ్యుడిషియల్ కమిషన్ వేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. హైకోర్టు సిట్టింగ్ జడ్జి లేదా సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి, లేదంటే రిటైర్డ్ జడ్జితో కమిషన్ వేయాలి. భవిష్యత్‌లో ఇలాంటివి జరగొద్దంటే జ్యుడిషియల్ కమిషన్ వేసి నిజాలు నిగ్గు తేల్చాలని కేటీఆర్ అన్నారు. నంది నగర్‌లోని తన నివాసంలో నిరుద్యోగ అభ్యర్థులతో సమావేశం అనంతరం వారితో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

తెలంగాణలోని నిరుద్యోగ యువత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధి నాయకత్వం, రాహుల్ గాంధీ చెప్పిన మాటలను విశ్వసించి ఆ పార్టీకి ఓటేశారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నాడు చెప్పింది. ఇది కాంగ్రెస్ గ్యారెంటీ అంటూ అశోక్ నగర్ దాకా వచ్చి నమ్మబలికే విధంగా వాగ్దానం ఇచ్చారు. వారి మాటలను నమ్మి కచ్చితంగా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలనే సంకల్పంతో ఇవాళ ఇక్కడున్న వారంతా మాకు వ్యతిరేకంగా ప్రచారం చేసి మమ్మల్ని ఓడించడానికి శతవిధాలా ప్రయత్నించారు. వారంతా కూడా రాహుల్ గాంధీ మాటలను నమ్మారు. 2 లక్షల ఉద్యోగాలంటే నమ్మి కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మా తలరాతలు మారుతాయి.. మా బతుకులు మారుతాయి ఉద్యోగాలు వస్తాయని చెప్పి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, అందర్నీ మెప్పించి ఒప్పించి బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్న వాతావరణాన్ని కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మలిచే దాంట్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన నిరుద్యోగ యువత వీరు. కానీ వారి ఆశలను ఆడియాశలను చేస్తూ.. జాబ్ క్యాలెండర్ అని చెప్పి మోసం చేశారు. ఈ శతాబ్దపు అది పెద్ద మోసం అయి ఉంటుంది 2 లక్షల ఉద్యోగాల భర్తీ అని కేటీఆర్ పేర్కొన్నారు.

గ్రూప్ 1 రిక్రూట్‌మెంట్‌లో భాగంగా 500 ఉద్యోగాలకు కేసీఆర్ నోటిఫికేన్ ఇస్తే కాంగ్రెస్ దాన్ని రద్దు చేసి అదనంగా 63 పోస్టులు జోడించి.. అంటే 563 ఉద్యోగాలకు ఫ్రెష్ రిక్రూట్‌మెంట్ అని చెప్పి ఎగ్జామ్ పెట్టారు. కేసీఆర్ హయాంలో టీఎస్‌పీఎస్సీ పరీక్ష లీకైందని నిఘా వ్యవస్థ ద్వారా సమాచారం రాగానే.. సీఎంగా కేసీఆర్ నిర్ణయం తీసుకుని.. సరిదిద్దాలనే ఉద్దేశంతో ఆ పరీక్షను రద్దు చేశారు. కానీ ఈ ప్రభుత్వం 563 ఉద్యోగాలకు పరీక్షలు నిర్వహించగా అవకతవకలు జరిగాయి. కేసీఆర్ ఇచ్చిన జీవో వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు న్యాయం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 ద్వారా అన్యాయం జరుగుతుంది.. దయచేసి సవరించండి అంటే సవరించలేదు.. పెడచెవిన పెట్టారు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ నిప్పులు చెరిగారు.

ఇక ఎగ్జామ్స్ ఫలితాలు వెలువడిన తర్వాత తెలుగు మీడియం విద్యార్థులకు అన్యాయం జరిగిందని అక్రోశించినా పట్టించుకోలేదు. కొన్ని సెంటర్లలో ఉన్నవారికి ఎక్కువ మార్కులు వచ్చాయని, వరుసగా రూల్ నంబర్లు ఉన్నావారికి ఎక్కువ మార్కులు వచ్చాయని కుంభకోణం జరిగిందని నిరుద్యోగ అభ్యర్థులు ఆధారాలతో ఆరోపించారు. ఉద్యోగాలను అమ్ముకున్నారని సవరించండి అని ప్రభుత్వం వద్దకు వెళ్లినా న్యాయం జరగేలదు. చివరకు విధిలేక కోర్టును ఆశ్రయిస్తే ఇవాళ శుభవార్త చెప్పింది. గ్రూప్1 మెయిన్స్ పరీక్షల్లో లోటుపాట్లు జరిగాయని.. రీవాల్యుయేషన్ చేయాలని, లేదంటే మళ్లీ పరీక్షలకు వెళ్లాలని హైకోర్టు తీర్పునిచ్చింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా భేషజాలకు వెళ్ళి, విద్యార్థుల జీవితాలను ఆగం చేయకండి. విద్యార్థుల కష్టంతో మీరు గద్దెనెక్కి కూర్చున్నారు కాబట్టి వారికి రాజకీయ రంగు పూలమకుండా న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.

## గ్రూప్-1 అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి

- **హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు: కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు**
- **రేవంత్ రెడ్డి డబ్బులు తీసుకుని పోస్టులు అమ్ముకున్నారని సంచలన ఆరోపణలు**
- **గ్రూప్-1 పరీక్షలపై సీబీఐ విచారణ జరగాలని బీఆర్ఎస్ డిమాండ్**
- **కాంగ్రెస్–బీజేపీ ములాఖత్ ఆరోపణలతో తెలంగాణ రాజకీయాల్లో చర్చ**

**సిద్దిపేట(పవర్), హైదరాబాద్ :**



తెలంగాణ భవన్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, గ్రూప్ 1 పరీక్షల్లో జరిగిన అక్రమాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పును ప్రభుత్వానికి చెంపపెట్టుగా అభివర్ణించిన ఆయన, గ్రూప్1 మెయిన్స్ పరీక్షలో తప్పులు జరిగాయని కోర్టు నమ్మినట్లు తెలిపారు. ఈ సందర్భంగా, రీవాల్యుయేషన్ లేదా రీఎగ్జామ్ నిర్వహించాలని హైకోర్టు సూచించిందని ఆయన వెల్లడించారు. బీఆర్ఎస్ తరపున కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, గ్రూప్1 పరీక్షల్లో దేశంలో ఎక్కడా లేని విధంగా స్కామ్ జరిగిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డబ్బులు తీసుకుని గ్రూప్1 పోస్టులను అమ్ముకున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఈ విషయంలో రేవంత్ రెడ్డిపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేసిన ఆయన, బీజేపీ నేత బండి సంజయ్ కూడా ఈ విచారణను కోరాలని సూచించారు. సీఎంఓ ఆఫీసు నుంచే ఈ పోస్టులు అమ్ముడుపోయాయని, రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికిపోయారని ఆయన విమర్శించారు. కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ జనతా గ్యారేజ్‌లా మారిందని, గ్రూప్1 అంశంపై తాను మాట్లాడినందుకు తనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌కు పోలీసులు వచ్చి సీన్ ఆఫ్ అఫెన్స్ చేయాలని చెప్పగా, సీపీని ప్రశ్నించడంతో వారు వెనక్కి వెళ్లిపోయారని తెలిపారు. "రేవంత్ రెడ్డి లాగా మేము ఫోజులు కొట్టము," అని ఆయన సెటైర్ వేశారు. కేసీఆర్ హయాంలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు సమర్థవంతంగా వచ్చాయని గుర్తు చేసిన కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ పాలనలో పేపర్ లీక్ జరిగితే కేసీఆర్ వెంటనే పరీక్షను రద్దు చేశారని, కానీ రేవంత్ రెడ్డి ఎందుకు గ్రూప్1 మెయిన్స్‌ను రద్దు చేయలేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రూప్1 పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్‌ను తూతూమంత్రంగా పెట్టారని విమర్శించారు.

అశోక్ నగర్‌లో నిరుద్యోగ యువతను రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి రెచ్చగొట్టారని ఆరోపించిన ఆయన, తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ అలయన్స్ నడుస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ హయాంలో గ్రూప్1 పేపర్ లీక్ అయినప్పుడు బండి సంజయ్ గగ్గోలు పెట్టారని, కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అవకతవకలు జరిగినా బండి సంజయ్ నోరు మెదపకపోవడం ఎందుకని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి, బండి సంజయ్ ములాఖత్‌లో నడుస్తున్నారని ఆరోపించారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై రేవంత్ రెడ్డి ఇచ్చిన స్క్రిప్టును బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ చదువుతున్నారని, అసెంబ్లీలో రేవంత్ రెడ్డి, పాల్వాయి హరీష్ కుమ్మక్కై మాట్లాడుతున్నారని విమర్శించారు. యూరియా సరఫరాలో కూడా బీజేపీ, కాంగ్రెస్ ములాఖత్ అయ్యారని ఆయన ఆరోపించారు. ఈ ఆరోపణలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ బీఆర్ఎస్ నేతలు మరిన్ని డిమాండ్లు చేస్తున్నారు.

## ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం రేవంత్ భేటీ

**గత ప్రభుత్వ అధిక వడ్డీ రుణాలపై లోన్ రీస్ట్రక్చరింగ్ విజ్ఞప్తి**

**విద్యారంగ అభివృద్ధికి ₹30 వేల కోట్లు కోరిన తెలంగాణ సీఎం**

**సిద్దిపేట(పవర్), డిల్లీ :**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. ఈ భేటీలో రాష్ట్రంలోని వివిధ ఆర్థిక, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, గత ప్రభుత్వం తీసుకున్న అధిక వడ్డీ రుణాలను రీస్ట్రక్చర్ చేయాలని, అలాగే, తెలంగాణలో విద్యారంగ అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రిని కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు తీసుకున్న అప్పులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ రుణాల చెల్లింపులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, వాటిని తిరిగి చెల్లించడానికి లోన్ రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణలో విద్యారంగం అభివృద్ధికి కేంద్రం అండగా నిలబడాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా, యంగ్ ఇండియా స్కూల్స్, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి ₹30 వేల కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే యంగ్ ఇండియా స్కూల్స్ పథకం ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయని ఆయన తెలిపారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉందని, మొత్తం 2.70 లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో లబ్ధి పొందుతారని చెప్పారు.

## ఒకప్పుడు ఏపీలో అమ్ముకుని హైదరాబాద్‌కు వచ్చేవారు.. ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది.. మల్లారెడ్డి కీలక వ్యాఖ్యలు

**సిద్దిపేట(పవర్), తిరుమల :**



గతంలో ఏపీలో అమ్ముకుని హైదరాబాద్‌కు వచ్చేవారని.. కానీ ఇప్పుడు మొత్తం రివర్స్ అవుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత చామకూర మల్లారెడ్డి అన్నారు. తెలంగాణలో ఇప్పుడు రియల్ ఎస్టేట్ పరిస్థితి బాగోలేదని మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి తెలిపారు. తన పుట్టిన రోజు సందర్భంగా తిరుమల శ్రీవారిని మంగళవారం ఉదయం మల్లారెడ్డి దర్శించుకున్నారు.

దర్శనం అనంతరం చామకూర మల్లారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లలో దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణను కేసీఆర్ అభివృద్ధి చేశారని తెలిపారు. హైదరాబాద్‌కు కేటీఆర్ మల్టీ నేషనల్ కంపెనీలను తీసుకొచ్చారని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ రియల్ ఎస్టేట్ పరిస్థితి బాగోలేదని తెలిపారు. గతంలో ఏపీలో అమ్ముకుని హైదరాబాద్‌కు వచ్చేవారని.. కానీ ఇప్పుడు పరిస్థితి మొత్తం రివర్స్ అవుతోందని ఆవేదన చెందారు. తెలంగాణ వాళ్లు కూడా ఏపీలో ఆస్తులు కొని వ్యాపారాలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తేనే పాత రోజులు వస్తాయని అభిప్రాయపడ్డారు. తెలంగాణకు మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆ దేవుడిని ఈ సందర్భంగా ప్రార్థిస్తున్నానని తెలిపారు.

ఇప్పుడు ఆంధ్రా అంతా కూడా చంద్రబాబు నాయుడు చాలా బాగా అభివృద్ధి చేశాడు.

ఏపీ సీఎం చంద్రబాబుపై కూడా చామకూర మల్లారెడ్డి ప్రశంసలు కురిపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చంద్రబాబు బాగా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఏపీకి ప్రధాని మోదీ రూ.లక్షల కోట్లు కేటాయిస్తున్నారని పేర్కొన్నారు. ఏపీలో అభివృద్ధిని చంద్రబాబు పరుగులు తీయిస్తున్నారని వ్యాఖ్యానించారు.



## దుబ్బాకప్రభుత్వ పాఠశాలలో సిద్దిపేట శ్రీనివాస డెంటల్ సూపర్ స్పెషలిస్ట్ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన కీసర స్వామి

- డాక్టర్స్ కు చిరు సన్మానం చేసిన ఉపాధ్యాయ బృందం మరియు కీసర స్వామి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 9 ప్రతినిధి**

ఈరోజు దుబ్బాకలో విద్యార్థులందరికీ శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల వారి సహకారంతో ప్రభుత్వ గౌట్ హైస్కూల్ మరియు జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. అదేవిధంగా చిన్నారులకు ఎదురయ్యే దంత సమస్యల మీద అవగాహన కల్పిస్తూ ఉచిత ట్రీట్మెంట్ అందించడం జరిగింది చిన్నారులు భవిష్యత్తులో దంత సమస్యల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరిస్తూ భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో ఉండడానికి మంచి నడవడిక అలవాటు చేసుకోవాలని అన్నారు విద్యార్థులు చాక్లెట్స్ మరియు గుట్కా పాన్ చెడు వ్యాసాలకు బానిస కాకుండా ఉండాలని అన్నారు దాదాపు ఈ యొక్క వైద్య శిబిరంలో 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు అదేవిధంగా ఈ హెల్త్ క్యాంపుకు సహకరించిన శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు లైబ్రరీ విద్యార్థులు పాల్గొన్నారు



## దుబ్బాక ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించిన మాలమహానాడు నాయకులు

- జీవో నెం. 99ని రద్దు చేయాలని డిమాండ్

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 9 ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు పిలుపు మేరకు, దుబ్బాక నియోజకవర్గంలోని మాల మహానాడు నాయకులు,సభ్యులు ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించారు. జీవో నెం. 99ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు.ఏబీసీడీ వర్గీకరణ ద్వారా మాలలకు జరుగుతున్న అన్యాయం గురించి అసెంబ్లీలో మాట్లాడాలని ఎమ్మెల్యేను కోరారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ కాల్వ నరేష్, దుబ్బాక అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కాల్వ లింగం, అంబేద్కర్ సంఘం సెక్రెటరీ ఆస శేఖర్, మరియు ఇతర నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ విషయంపై ప్రభుత్వానికి తెలియజేయాలని వారు కోరారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల దుబ్బాక లో ఘనంగా కాలోజీ జయంతి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 9 ప్రతినిధి**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో కాలోజీ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవం తెలుగు శాఖ మరియు ఆంగ్ల విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే భవాని పాల్గొని తెలంగాణ భాష ఔన్నత్యాన్ని మహనీయుల ఆశయాలను తెలియజేస్తూ, అంతరించిపోతున్న తెలంగాణ పదాలను తెలంగాణ మాధుర్యాన్ని గుర్తు చేసుకున్నారు. "అన్య భాషలు నేర్చి ఆంధ్రము మరిచేవు" అన్న కాళోజి మాటలను గుర్తు చేస్తూ, సందర్భానికి అనుగుణంగా వేరే భాష తప్పనిసరి ఉన్న చోటు తప్ప మిగిలిన అన్ని చోట్ల తెలుగు భాషను ఉపయోగించాలని కోరారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్యాంసుందర్ మాట్లాడుతూ "చావు నీది పుట్టుక నిబతుకాంత దేశానిది" అన్న కాళోజి కవితని గుర్తు చేస్తూ కాళోజి గురించి మన తెలంగాణ భాష గురించి ఆయన పోరాడిన విధానాన్ని వివరిస్తూ, అన్ని భాషల్ని గౌరవిస్తూనే మన భాషను నేర్చుకోవాలని చెప్పారు. ఇంగ్లీష్ అధ్యాపకులు వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ భాష చచ్చిపోకుండా ఉండడానికి పదాలను విస్తృతంగా వాడడం రాయడం నేర్చుకోవాలని అది ఒక అభ్యాసంగా మారాలని తెలంగాణ భాషని వినియోగించాలని కోరారు. తెలుగు అధ్యాపకులు డాక్టర్ వి వెంకటేష్ మాట్లాడుతూ " బడి పలుకుల భాష కాదు పలుకుబడుల భాష రావాలి" అన్న కాళోజి నారాయణ రావు మాట నిజం చేస్తూ, తెలంగాణ మాండలికం పుస్తకాల్లోకి ప్రచురించబడాలని, అప్పుడే భాషకు సార్థకత లభిస్తుందని భవిష్యత్ తరాలకు అందించబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు మరియు కళాశాల అధ్యాపకులు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, స్వాతి, రఘునందన్ రావు, ఆంజనేయులు, రాజశేఖర్, చందన మరియు అధ్యాపకేతరులు సాయి కృష్ణ, రాజు, ఇమ్రాన్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



## గజ్వేల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం : కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి**



సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ సిద్దిపేట జిల్లా ఆసుపత్రి లో కాంట్రాక్ట్ వర్కర్ల నియామకం జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని, కార్మికులకు సంబంధించి పూర్తిస్థాయిలో జీతాలు ఇవ్వకుండా కాంట్రాక్టర్ మోసాలకు పాల్పడుతున్నారని, రోజువారీగా పేషంట్ వద్ద డబ్బులు వసూలు చేసి సూపర్వైర్లకు వాటాలు ఇస్తున్నారని సమగ్రంగా దర్యాప్తు జరిపించి జరిపించి ప్రజలకు న్యాయం సిపిఐ ఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఆరు నెలల కాలంలో జరిగిన హాస్పిటల్ కాంటాక్ట్ కార్మికుల నియామకంలో సూపర్వైజర్ల ద్వారా పదివేల నుండి 50 వేల వరకు వసూలు చేసి అక్రమాలకు కాంట్రాక్టర్ పాల్పడ్డాడని అన్నారు. ప్రతినెల గవర్నమెంట్ జీవో ప్రకారం 15,600 వేతనం ఇవ్వాల్సి ఉండగా కేవలం 11000 మాత్రమే ఇస్తున్నారని ఈఎస్ఐపిఎఫ్ కటింగ్ జరిగినా అమలు చేయడం లేదని కార్మికులకు ఖాతా నంబర్ ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. వివిధ సెక్షన్ లో ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్న కార్మికులు సూపర్వైజర్లకు రోజువారీగా వాటాలిస్తున్నారని లేనిచో మర్నాడు ఉదయం కార్మికులను వేధింపులకు పాల్పడుతూ పనులకు రానివ్వకుండా చేస్తున్నారని, మహిళలను వేధింపులు పాల్పడుతూ లో బరుచుకుంటున్నారని అన్నారు. కాంట్రాక్టర్లకు మరియు ఆస్పత్రి సిబ్బంది మధ్య ఒప్పందంతో కార్మికుల నియామకాలు అక్రమాలు జరిగాయని అన్నారు. పోస్టుమార్టం వద్ద సుమారు 3 నుంచి 5000 వరకు చేస్తున్నారని రోజువారి వసూళ్లలో కూడా ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నత వర్గాలు మరియు కొద్దిమంది డాక్టర్స్ పాత్ర ఉందని అన్నారు. ఎమర్జెన్సీ లో కూడా పేషెంట్లను హైదరాబాద్ కు తరలిస్తూ మార్గమధ్యంలో ప్రైవేటు ఆసుపత్రులకు తీసుకెళ్లడం జరుగుతుందని దీనిపై సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. అనేక రకాల నైపుణ్య డాక్టర్స్ ఉన్న ఆపరేషన్ చేయడం లేదని, వివిధ కారణాలతో వచ్చిన ప్రజలను సౌకర్యాలు లేవు అంటూ ప్రైవేటు ఆసుపత్రులకు ప్రోత్సహించడం జరుగుతుందని వివిధ రకాల పరీక్షలకు ప్రైవేట్ పలానా ల్యాబ్ లో చూపించడం జరుగుతుందని అన్నారు. కావున ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించి, సమయపాలన పాటించని అధికారులపై మోసాలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో ప్రత్యక్ష ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు.



## భగయత్ లో ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞము

- యజ్ఞం లో వేల సంఖ్య లో భక్తులు

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 09 ( సిద్దిపేటపవర్ ):**

ఉప్పల్ భగయత్ లో విశ్వబ్రాహ్మణ ఆత్మాగౌరవ భావన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 17న శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం ఘనంగా జరగనుంది. ఈ సందర్భంగా శ్రీనివాస్‌నగర్‌లో శ్రీ విరాట్ విశ్వకర్మ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మదన్ మోహన్ మాట్లాడుతూ... ఈ యజ్ఞానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. భక్తులకు వసతి, భోజన వసతి, తాగునీరు, వైద్య సహాయం వంటి సదుపాయాలు కల్పించనున్నామని వెల్లడించారు. ఈ మహోత్సవానికి విశ్వబ్రాహ్మణ సమాజంతో పాటు అన్ని వర్గాల ప్రజలు, కులమత భేదాలు లేకుండా అధిక సంఖ్యలో పాల్గొనాలని అధ్యక్షుడు సుంకోజు రమేష్ చారి, ప్రధాన కార్యదర్శి కల్లోజు సువర్ణ చారి, కోశాధికారి నాగోజు రామ చారి పిలుపునిచ్చారు. రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు వేములవాడ మదన్ మోహన్ ఆచార్య, నాగారం భాస్కరాచారి, రాళ్లబండి విష్ణు చారి, పుల్లోజు అశోక్ చారి మీడియా సమావేశంలో పాల్గొన్నారు.




## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

- వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయకుమార్
- తిమ్మాపూర్ గ్రామ సమస్యలను మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లి అతి త్వరలో పరిష్కారం చేస్తాం
- తిమ్మాపూర్ గ్రామ ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటండి విజయ్ కుమార్

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం:**

జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసానిపల్లి రాజు ఆధ్వర్యంలో ఆశ్రయం హ్యాండ్స్ ఆఫ్ హోప్ సంస్థ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొమ్ము విజయకుమార్ ఆశ్రమం హోప్స్ మాట్లాడుతూ ప్రస్తుతం విజృంభిస్తున్న విష జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ చుట్టూ పరిసరాలను కోఆర్డినేటర్ జయరాజు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎమ్మార్పీ ఎస్ సామాజిక అంశాల పైన నిరంతరం పోరాటం చేసే సంఘం అని ఎమ్మార్పీఎస్ ను అభినందించారు. ఆశ్రయం హ్యాండ్స్ ఆఫ్ హోప్ సంస్థ 20 సంవత్సరాలుగా పేదలకు వైద్యం అందించే విషయంలో అగ్రగామిగా ఉందన్నారు.ఈ సంస్థ చేపట్టిన వైద్య శిబిరాలు చాలా సక్సెస్ ఫుల్ గా ఉన్నాయని అన్నారు. రక్త పరీక్షలు, బిపి షుగర్ పరీక్షలు, ఎక్సరే, ఈసీజీ, కంటి పరీక్షలు చేసి ఉచితంగా కండ్ల అద్దాలు మరియు మందు ఇవ్వడం పేదలకు ఎంతో మేలు చేశాయి అన్నారు. తిమ్మాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం లో జనరల్ పేషెంట్స్ 386 కంటి పేషెంట్స్ 216కంటి ఆద్దలు 65 డెంటల్ 42 పరీక్షలు చేసి ఉచితంగా మందులు కళ్లద్దాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మా సంస్థ నుండి జె. జయరాజు కో ఆర్డినేటర్ డా జితేంద్ర రెడ్డి జనరల్ ఫిజిషియన్ భరత్ జనరల్ ఫిజిషియన్ డా. రాగ చందన జనరల్ ఫిజిషియన్ డా. లిఖిత డెంటల్ డాక్టర్ . నవీన్ కంటి ప్రరీక్ష . కుసుమ ల్యాబ్ స్వామి ఫార్మసీ శామ్యూల్,సామ్ కంచి రవి,శివ తిమ్మాపూర్ గ్రామం సర్పంచ్ శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ అనంతసాగర్ గ్రామ అధ్యక్షుడు దండు రవీందర్ తిమ్మాపూర్ గ్రామస్తులు కొంతం లక్ష్మయ్య అక్కరాజు రాజయ్య, మెండె కనకయ్య, టి. సత్యనారాయణ పోచంపల్లి రమేష్ గుండ్రు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.





## వావ్... గణేష్ ప్రతిమ నీడలో వాళ్ల డాడీ శంకరుడు

- సోషల్ మీడియాలో వీడియో చక్కర్లు
- ఇంస్టాగ్రామ్ లో ఆరు మిలియన్ల వ్యూస్

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 09 ( సిద్దిపేట పవర్ ) :**



హైదరాబాద్ కూకట్పల్లి ప్రగతి నగర్ లో స్థిరపడ్డ జగిత్యాల జిల్లా మల్యాల పట్టణం తూర్పు వాడ కు చెందిన వంగ రవి చంద్ర అనే సాఫ్ట్ వేర్ ఇంజనీర్ తన కళా నైపుణ్యంతో షాడో కాన్సెప్ట్ తో తయారుచేసిన వినాయకుడి ప్రతిమ అందరిని విశేషంగా ఆకట్టుకుంటుంది. చూడడానికి సాదారణ ప్రతిమల కనిపించే క్లేతో తయారు చేసిన గణేశుడి చిన్న విగ్రహం చీకటిలో విగ్రహం గోడకు పెట్టి కింద క్యాండిల్ వెలిగించగా గణేశుడి ప్రతిమ నీడలో వాళ్ల నాన్న శివుడి ప్రతిరూపం కనిపిస్తుంది. దీన్ని చూసిన స్థానికులు రవిచంద్ర కళ నైపుణ్యాన్ని మెచ్చుకుంటూ అభినందిస్తున్నారు. మరోవైపు ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. 6 మిలియన్ల వ్యూస్ రావడంతో రవిచంద్ర సంతోషం వ్యక్తం చేస్తున్నాడు.. దీన్ని తయారు చేయడానికి రెండు నెలలకు పైగా సమయం పట్టిందని రవి చంద్ర పేర్కొన్నారు.

## మాజీ ఎంపీటీసీ ఎల్లా గౌడ్ మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించిన

- టిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 9 ప్రతినిధి**

అక్బర్పేట్ భూంపల్లి మండలం చిన్న నిజాంపేట్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ ఎల్లా గౌడ్ కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ వారి కుటుంబ సభ్యుని పరామర్శించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, దుబ్బ రాజా గౌడ్,మహేందర్ గౌడ్,శ్రీను,బిక్షపతి, మహిపాల్,వీరయ్య,మల్లేశం, ప్రశాంత్ , స్వామి, కనకయ్య,మల్లాయిపల్లి మాజీ ఉపసర్పంచ్ రాములు,పరుశురామ్,కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.



## విద్యా ప్రమాణాల పెంపులో సంగని రాజు కృషి ఎంతో గొప్పది

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 09 ( సిద్దిపేట పవర్):**

నేటి పోటీ ప్రపంచంలో ఏమాత్రం రాజి పడకుండా, విద్యా ప్రమాణాలను పెంపొందిస్తూ, నేటి విద్యార్థుల భవిష్యత్ కు బంగారు బాటలు వేస్తున్న కృష్ణవేణి గ్రూఫ్ ఆఫ్ చైర్మన్ సంగని రాజు కృషి ఎంతో అమూల్యమైనదని భోలక్ పూర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ డా.మంచాల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన సంగని రాజును దుశ్శాలువతో సన్మానించి, మెమోంటోను అందించారు. ఈసందర్భంగా డా.మంచాల శ్రీనివాసులు మాట్లాడుతూ..చైర్మన్ సంగని రాజు ఆశీస్సులు, గైడెన్స్ తో భోలక్ పూర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ దిన, దినం అభివృద్ధి చెందుతూ, చక్కటి ఫలితాలను సాధిస్తుందన్నారు. విద్యావేత్త సంగని రాజు తమకు గురు, దైవ సమానులని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.




## వజ్రమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకర రవిశంకర్

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**

గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ మాజీ ఎఫ్ డి సి వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి వంటేరు వజ్రమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో వంటేరు వజ్రమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంక రవిశంకర్ మాజీ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి నివాళులు అర్పించారు. వారి వెంట కొట్టాల యాదగిరి రాచమల్ల ఉపేందర్ రెడ్డి సతీష్ తదితరులు ఉన్నారు.



# నంగునూరులో రికార్డు స్థాయిలో లడ్డు వేలం

- రూ.50లకు లడ్డు కైవసం చేసుకున్న చక్రధర్ గౌడ్ యువసేన

**నంగునూరు, సెప్టెంబరు 9 (సిద్దిపేట పవర్)**

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో శ్రీ రామ చైతన్య యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణేశ మండపం వద్ద వినాయకుని లడ్డు వేలం పాటలో రూ.50లు పలికింది. మండలం మొత్తం మీద ఇదే రికార్డు కావడం విశేషం. నంగునూరులో శ్రీరామ చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేశ్ నవరాత్రులు నిర్వహించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 13 రోజులపాటు పూజలు అందుకున్న వినాయకుని లడ్డు వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో లడ్డును చక్రధర్ గౌడ్ యువసేన సభ్యులు రూ.50 వేలకు దక్కించుకున్నారు. చక్రధర్ గౌడ్ యువసేన ప్రతినిధి గోనెపల్లి శివప్రసాద్ గౌడ్ కు లడ్డును శ్రీ రామ చైతన్య యూత్ అసోసియేషన్ ప్రతినిధులు అందించారు.





# స్థానిక సంస్థల ఎంపిటీసీ, జెడ్పిటీసీ ఎన్నికలకు బీఎస్పి సిద్ధం

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 09 ప్రతినిధి..**

దుబ్బాక ఏంపిడిఓ కార్యాలయంలో రానున్న ఏంపిటీసీ, జెడ్పిటీసీ ఎలక్షన్ల గురించి అన్ని పార్టీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ తరపున పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం ఉపాధ్యక్షులు బండ నర్సింలు(పెద్ద చీకోడ్). సమావేశం లో ఆయన మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని ఆయన ధీమా వ్యక్తం చేసారు. సమావేశం అనంతరం ఆయన తో పాటు దుబ్బాక నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కరికే నర్సింలు(రాజక్కపేట) మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడిన మహనీయుల అడుగుజాడలలో నడిచి వారి కలలను నేరవేర్చే వరకు బహుజన సమాజ్ పార్టీ పోరాటం చేస్తుందని వారు అన్నారు. బహుజన సమాజ్ పార్టీ ఏస్సి ఏస్టీ బీసీ మైనార్టీలు ఓసీ లలో ఉండే నిరుపేదల కోసం పోరాటం చేస్తూ రాజ్యాధికారం సాధించే వరకు తమ పార్టీ పోరాటం చేస్తూందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ నాయకులు,కార్యకర్తలు, బహుజన వాదులు సైనికులుగా పని చేసి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని వారు అన్నారు.




# నంగునూరు లో డ్రై డే

**నంగునూరు, సెప్టెంబరు 9( సిద్దిపేట పవర్)**

మండల కేంద్రమైన నంగునూరులో శుక్రవారం డ్రై డే నిర్వహించా ఉన్రు. డ్రై డే లో భాగంగా పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, ఆరోగ్య సహాయకురాలు బిందు, అంగన్వాడీ కార్యకర్తలు తోట పద్మ, విమల, రాజేల్లవ్వ, ఇందిర ఆశా కార్యకర్తలు, తదితరులు గ్రామంలోని వీధుల్లో తిరిగి నీటి నిలువ ఉండే ప్రాంతాలను గుర్తించి నీటిని తొలగించారు. రోజుల తరబడి ప్లాస్టిక్ డ్రమ్ములు, పాత టైర్లు వంటి వాటిలో నిలిచిన నీటిని తొలగించారు. అనంతరం ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు.



# ఉన్నది ఒక్కటే జిందగీ...సూసైడ్ లు వద్దు...






- నేడు ప్రపంచ ఆత్మహత్యల నివారణ రోజు

**(సెప్టెంబర్ 10వ తేది)**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 09 (సిద్దిపేట పవర్):**

సమస్యలు మనిషికి కాకపోతే మరెవరికి వస్తాయి అనే ఆలోచన వస్తే జీవితంలో ఆత్మహత్య చేసుకోవాలి అనే ఆలోచననే కలుగదు. ఉన్నది ఒక్కటే జిందగీ, జీవిస్తున్న జీవితమే, ఆర్థిక, వ్యక్తిగత, మానసికవేదనకు, క్షోభతో ఇలా అనేక కారణాలతో క్షణికావేశంలో తీసుకునే నిర్ణయంతో తనువు చాలిస్తున్నారు. అయితే బతికి సాధించుకోవాలని, ఆత్మహత్యతో ఏ ప్రయోజనం లేకపోగా మీ జీవితమే కోల్పోకుండా, మీ మీద ఎన్నో ఆశలు పెట్టుకున్న వారి జీవితాలను అంధకారంలోకి నెడుతుంది. నేటి ఆధునిక పోకడతో చిన్న, పెద్దా అనే తారతమ్యం లేకుండా చదువులేనివాళ్ళు, చదువుతూ ఉన్నవాళ్లు, ఉన్నతమైన స్థానాలలో ఉన్నవాళ్లు సైతం బలవర్మరణాలకు పాల్పడుతున్నారు, మరికొందరు బెట్టింగ్, జూదం, డ్రగ్స్, ఇతర వ్యసనాలకు బానిసలుగా మారి శారీరకంగా నష్టపోవడమే కాకుండా ఆర్థికంగా చితికిపోతున్నారు, పర్యావసనంగా తనువు చాలించాలి అనే ఆలోచనలకు వెళ్లిపోతున్నారు. ప్రేమ విఫలం అని, ఉద్యోగం రాలేదని, ఉద్యోగం పోయిందని, కుటుంబ తగాదాలు అని ఇలా అనేక రకాల కారణాలు చెప్తూ మృత్యువును కోరుకుంటున్నారు. ప్రేమలో ఓడిపోయినంత మాత్రాన మీరు ఒంటరి కాదు, మీకు మీరు ఉన్నారు, మరోపక్క మీ శ్రేయోభిలాషులు, బంధువులు ఎందరో ఉన్నారు, వారి గురించి ఒక్కసారి ఆలోచించు. ప్రేమ జీవితం కాదు.. జీవితంలో ఒక భాగం మాత్రమే. ఆర్థికంగా నష్టపోయినంత మాత్రాన మీరు చేవలేని, చాతకాని వాళ్ళు కాదు, ఒకదాంట్లో నష్టం వస్తే మరో మార్గం, కుదరకపోతే చిన్న ఉద్యోగం చేస్తూ కూడా దర్జాగా బ్రతికేయొచ్చు, వాళ్ళు ఏమంటారో, వీళ్ళు ఏమనుకుంటారో అని ఆలోచిస్తూ ప్రాణం తీసుకుంటే పోయేది నీ ప్రాణమే, వాళ్ళది కాదు. చేతకాక చనిపోయారు అనే అపవాదు కూడా చనిపోయాక మోయాలి, అది మీ కుటుంబసభ్యులకు సైతం తీరని లోటు అవుతుంది, వ్యసనాలు అని తెలిసి కూడా అలవాటు చేసుకోవడం ముమ్మాటికీ తప్పు మీదే అవుతుంది, ఎవరో బలవంతం చేస్తే, ఎవ్వరి ఆనందం కోసమో మీరు ఈ దురలవాట్ల రొంపిలో దిగితే కూరకపోయేది మీరే, మీరే తప్పటకుడు వేస్తె మీ కుటుంబంలో ఎవ్వరికి మంచి చెప్పగలరు. వ్యసనాలకు అలవాటు చేసే ఎవ్వరైనా వాళ్ళు మీ ఆప్తులు కాదు అని గ్రహించండి, వాళ్ళు చెడ్డయిందే కాకుండా మిమ్మల్ని తప్పుడు మార్గాలలో తీసుకెళ్తున్నారు అనేది మొదట్లోనే గ్రహించండి. అలాంటి స్నేహాలు, బంధాలు ఏవైనా విదిలించుకోండి, మిమ్మల్ని మీరు గెలవండి. మీరు వేసే ఒక్క చిన్న తప్పట్టడుగు జీవితాన్నే తారుమారు చేస్తుంది. ఒక్క క్షణం ఒకే ఒక్క క్షణం మిమ్మల్ని మీరు నిగ్రహించుకొని ఆలోచిస్తే మీ నిర్ణయం ఎంత అసహ్యించుకునేదో మీకే అర్థం అవుతుంది. మీరు ఎంత పెద్ద తప్పు చేయాలనుకున్నారో అర్థం అవుతుంది. చుట్టూ ఉండే జీవితాలను గమనించండి, ఎందరో ఎన్నో కష్టాలు, నష్టాలు బాధలు పడుతూ, అనేక సమస్యలను ఎదుర్కొంటూ, ఎదురయ్యే సమస్యలకు ఛాలెంజ్ విసురుతూ విజయం వైపు పయనిస్తున్నారు, ఉన్నంతలో సర్దుకుపోతూ జీవితాలను వెళ్లబుచ్చుతున్నారు. వాళ్లకు ఉండే సమస్యలలో మీ సమస్య ఎంత ? ఆర్థిక నష్టం అనేది పరిస్థితుల ప్రభావంలో సహజం, అంత మాత్రాన ఆత్మహత్య చేసుకుంటే ఆర్థిక సమస్యలు తీరిపోతాయా ? మీరు పిరిగివాళ్లుగా మిగిలిపోతారు. ప్రేమలో విఫలమైదని జీవితాన్ని ముగించేనుకుంటే మరి మీ ప్రేమ కన్నా మీ కన్నా వాళ్ళ ప్రేమ చిన్నదా ? వారి జీవితాలు ఎం అవుతాయని ఎప్పుడైనా ఆలోచించారా ? వివాహానికి ముందే ప్రేమ విఫలం అయినందుకు సంతోషపడాలి, ఇంకా మీ చేతిలో చాల సమయం ఉంది, చెడు జ్ఞాపకాలను ముగించేసి సరికొత్త ఆలోచనలతో, నూతన జీవితానికి పునాది వేయాలి. సరికొత్త జీవితాన్ని ప్రారంభం చేసి మీరు ఏమిటో నిరూపించుకునే అవకాశం ఉంటుంది. ఆ జీవితాన్ని సంతోషంగా ఆస్వాదించాలని, కష్టాలు ఎదుర్కొని మనచుట్టూ ఉండే వారిని సంతోషపెట్టాలి. ఓడిపోవడం తప్పు కాదు, విజయానికి ఓటమి ఒక మెట్టే, మారుతున్న కాలానికి తగ్గట్లుగా ధైర్యంగా ముందుకు సాగండి, గెలుపుమార్గాలు ఎదురవుతాయి. ప్రేమ, పెళ్లి, వ్యాపారం, ఉద్యోగం, ఉన్నత చదువులు, బంధాలు ఏవైనా జీవితంలో ఒక భాగం మాత్రమే అవే జీవితం కాదు అనే సత్యాన్ని గ్రహిస్తే ఆత్మహత్య చేసుకోవాలి అనే ఆలోచన కూడా రాదు. జీవితం చాల విశాలమైనది,, ఒకటి కాకపోతే మరొకటి మనస్సును విశాలం చేసుకుంటే ప్రపంచం చాల పెద్దగా కనిపిస్తుంది, అనేక మార్గాలు బ్రతకడానికి, మీ గెలుపు లక్ష్యం ఏమిటో కూడా మీకు బోధపడుతుంది.

*డాక్టర్. వై. సంజీవ కుమార్,
ఫౌండర్ & ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్,
9493613555, 9393613555.

# దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట కౌన్సిలర్ బంగారయ్య కుటుంబాన్ని పరామర్శించిన

**బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 9 ప్రతినిధి**

మున్సిపాలిటీ 10వ వార్డు పరిధిలో తాజా మాజీ కౌన్సిలర్ కూరపాటి బంగారయ్య తల్లి కూరపాటి నాగమణి (90) అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ వారిని పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో దుబ్బాక మాజీ ఏఎంసీ చైర్మన్ కృష్ణ,సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, మల్లాయిపల్లి మాజీ ఉపసర్పంచ్ రాములు,శ్రీనివాస్ రెడ్డి,కోలా వెంకట్ స్వామి, పరుశురామ్,కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సత్య సాయి శతావర్ష సేవా యజ్ఞం

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 09 ( సిద్దిపేట పవర్ ) :**

పుట్టపర్తి సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా శివం రోడ్డు లోని సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సత్య సాయి సేవా సంస్థ ప్రతినిధి సాయిబాబా తెలిపారు. సమాజంలో అట్టడుగున ఉన్న బలహీనవర్గ, పేద ప్రజల ఉన్నతి,విద్యా, ఉపాధి స్వావలంబన రంగాలలో వారిని ప్రోత్సహించే విదంగా సత్య సాయి శతావర్ష సేవ యజ్ఞం సందర్బంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలు దయ, కరుణతో వ్యక్తిగత అభివృద్ధి, సామాజిక ప్రగతిని సాధించడానికి దోహదపడుతాయన్నారు.

**పేదలకు సాయం ఇలా.....**

విద్య, ఉపాధి అవకాశాలకు డెస్క్ టాప్లు, ల్యాప్ టాప్ లు, నైపుణ్య అభివృద్ధి , స్వయం ఉపాధికి సహకారం కోసంటైలరింగ్మిషన్లు,వికలాంగులకిసులభగమనం, ఆత్మగౌరవంకోసంట్రైసైకిళ్ళు,పట్టణ,గ్రామీణప్రాంతాల్లోనినిరుద్యోగులకోసంహౌజ్వైరింగ్,ఎలక్ట్రిక్మోటర్ వైండింగ్ టూల్ కిట్లు , నైపుణ్య వృత్తుల ప్రోత్సాహం కోసం ప్లంబర్,కార్పెంటర్ టూల్ కిట్లు, ఇంటి ఆధారిత ఆహార వ్యాపారాలకు వెట్ గ్రైండర్లు, మహిళలు స్వంతంగా వ్యాపారం ప్రారంభించేందుకు గాను బ్యూటీషియన్ కిట్లు, చిన్నవ్యాపారుస్థులకి స్థిరమైన ఉపాధికై పుష్ కార్టులు, విద్యాద్వారా మెరుగైన భవిష్యత్ కోసం విద్యార్థులకు స్కాలర్ షిప్ లు ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు. రాష్టవ్యాప్తంగా ఒక వెయ్యిమందిని శివం రోడ్డులో ఉన్న సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎంపిక చేయనున్నట్లు సాయిబాబా వివరించారు.

# యూరియా అరి గోసలు రైతులకు తప్పదా

**ప్రజా పాలన అంటే రైతులు యూరియా కోసం చెప్పలతో కొట్టు కోవడమా**

**బీ ఆర్ యస్ మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్**

సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం : యూరియా అరి గోసలు రైతులకు తప్పడం లేదని బీ ఆర్ యస్ మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం జగదేవపూర్ మండల కేంద్రంలోని విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ రైతులకు యూరియా అరి గోసలు తప్పడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల అవగాహన లేక ముదస్తు ప్రణాళిక లు చేయలేక రైతుల పట్ల సావితి తల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డికి ప్రతి పక్షలను తిట్టడం తప్ప పరిపాలన చేతకాని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న తాము ఇచ్చిన 420 హామీలను తుంగలో తొక్కిందని పేర్కొన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం, రైతులకు రుణ మాఫీ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతు బంధు మహిళలకు 25వందల మహా లక్ష్మి "గోవిందా "హరి గోవిందా గోవిందా " శివ గోవిందా " పథకాలు అన్ని ప్రజలను మభ్యపెట్టి గద్దె నెక్కిన కాంగ్రెస్ లోకల్ బాడీ ఎలక్షన్ లు పెట్టడానికి కూడా ధైర్యం చాలడం లేని అసమర్ధ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రోహిణి కార్తీ రాకముందు అధికారులతో ముదస్తు ప్రణాళికలు చేసి తెలంగాణ వ్యాప్తంగా మరి గజ్వేల్ రేక్ పెయింట్ లో నియోజకవర్గనికి ఎంత యూరియ అవసరం ఉందని అధికారులతో అంచనా వేసి రైతులకు అందుబాటులో తెచ్చి రైతు ఆటో డ్రైవర్ కి డబ్బులు ఇచ్చి పంపిస్తే ఇంటికి వచ్చేటట్టు చేసిన ఘనత కేసీఆర్ కదా అని గుర్తు చేశారు. యూరియా కోసం రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం లో మహిళా రైతులు చెప్పులతో కొట్టుకోవడం అసమర్ధ ప్రభుత్వం నిర్లక్ష్యం కదా ఉదయం 5గంటలకు లేచి లైండ్లో నిలబడిన యూరియా దొరకని పరిస్థితి ఇప్పుడు దపరించ్చిందని హేద్దేవా చేశారు. రైతుల ఉసురు తగిలి కాంగ్రెస్ ప్రభుత్వం నామరూపాలు లేకుండా పోతుందని హెచ్చరించారు.







# దుబ్బాకలో నూతనకోర్టు స్థలంకోసం పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ హైమావతి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 9 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలో మంగళవారం సాయంత్రం దుబ్బాక పట్టణంలో కొత్తగా కోర్టు కాంప్లెక్స్ నిర్మించడం కోసం కావలసిన స్థల అన్వేషణ జిల్లా కలెక్టర్ కె హైమావతి తో కలిసి జిల్లా జడ్జి శ్రీమతి సాయి రమాదేవి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా జడ్జి మరియు జిల్లా కలెక్టర్ సంయుక్తంగా మాట్లాడుతూ..... ప్రస్తుత దుబ్బాక కోర్టు ప్రాంతం లో 10 గుంటల స్థలం లో జడ్జి క్వార్టర్స్ నిర్మాణం, పాత తహసిల్దార్ కార్యాలయం లో రెవెన్యూ, సర్వే అధికారులు పూర్తి ప్రభుత్వ భూమిని స్థల వివరాలు సర్వే చేసి ఎంత స్థలం ఉందో సేకరించాలని ఆదేశించారు. రెవెన్యూ, సర్వే అధికారులు దీనికి సంబంధించిన పూర్తి ప్రక్రియ అతి త్వరలో క్షుణ్ణంగా పరిశీలించి మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి శాఖ వారు సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారమే కోర్టు కాంప్లెక్స్ డిజైన్ ను రూపొందించాలని తెలిపారు. అతి త్వరలో స్థలాన్ని సేకరణ పూర్తి చేసి భవన శంకుస్థాపన మరియు నిర్మాణం ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వీరి వెంట జిల్లా అదనపు న్యాయమూర్తి జయ ప్రసాద్, ఆర్డీఓ సదానందం, రెవెన్యూ, కోర్టు, సర్వే, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.